News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :9 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మెట్రో విస్తరణకు నిధులివ్వండి

**మూసీ ప్రక్షాళనకూ ఫండ్ కావాలె**

## ఆర్ఆర్ఆర్‌కు సహకరించండి

ఐటీఐఆర్, ఐఐఎం మంజూరు చేయండి

ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఎస్ఎల్బీసీ టన్నెల్ సహాయక చర్యలను మోదీకి వివరించిన సీఎం



## డ్రగ్స్ కేసు బయటికి తీస్తం

- సినీ నిర్మాత కేదార్.. కేటీఆర్ బిజినెస్ పార్ట్ నర్
- కేదార్ మృతిపై అనుమానాలున్నయ్
- దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరు?
- ఇటీవలే 3 అనుమానాస్పద మరణాలు
- వీటిపై కేటీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదు
- బీజేపీ గెలుపుకోసం బీఆర్ఎస్ పనిచేస్తోంది
- సీబీఐని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ ను విలీనం చేసుకునే ప్రయత్నంలో బీజేపీ
- ఐదు ప్రాజెక్టుల కోసం ప్రధానిని విన్నించాను
- అవి తెస్తే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తాం
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృత దేహం ఇండియాకు రానుందని అన్నారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో

వివరాలు 2లో..

## పోసాని కృష్ణమురళి అరెస్టు

- అరాచక శక్తికి అరదండాలు
- వైకాపా హయాంలో బూతులతో పేట్రేగిపోయిన వైనం
- చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సహా కుటుంబాల్లోని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కేసులు నమోదు
- అన్నమయ్య జిల్లాలో నమోదైన కేసులో తాజాగా అరెస్టు
- హైదరాబాద్‌లోని మై హోమ్ భూజాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు



వైకాపా హయాంలో నాటి ప్రభుత్వ పెద్దల అండదండలు, ఆదేశాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నారా లోకేశ్ సహా నాటి ప్రతిపక్షంలోని ముఖ్యులు, వారి కుటుంబాల్లోని మహిళలపై అసభ్య పదజాలం, బూతులతో పేట్రేగిపోయిన సినీ నటుడు, వైకాపా నేత పోసాని కృష్ణమురళి పాపం ఎట్టకేలకు పండింది. చిత్ర పరిశ్రమలో వర్గ విభేదాలు సృష్టించేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఫిర్యాదుపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు రోజుల కిందట నమోదైన ఓ కేసులో పోలీసులు బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో

వివరాలు 2లో..

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు.. పోలింగ్ కి ఏర్పాట్లు పూర్తి



ఫిబ్రవరి 27న తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,


వివరాలు 2లో..

## దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ



హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన బయో ఏషియా 2025 సదస్సులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు లైఫ్ సైన్సెస్ పాలసీపై కీలక వ్యాఖ్యలు చేశారు. లైఫ్ సైన్సెస్ పాలసీ పై త్వరలోనే క్యాబినేట్ లో నిర్ణయం తీసుకుంటామని.. దేశంలోనే తొలిసారిగా

వివరాలు 2లో..



## నిమిషానికి 5 వేల లీటర్ల నీటి ఊట

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో క్లిష్ట పరిస్థితి
- సొరంగాన్ని పరిశీలించిన నిపుణులు
- ఇప్పటికీ దొరకని కార్మికుల ఆచూకీ
- నిపుణులు, ఉన్నతాధికారులతో మంత్రుల సమీక్ష
- పూడికతీత వేగవంతానికి నిర్ణయం

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీని రెండో రోజూ ప్రశ్నించిన పోలీసులు.. 12న జగన్‌ను కలిసినట్టు అంగీకారం

- సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ అరెస్ట్
- వరుసగా రెండో రోజూ విచారించిన పోలీసులు
- 12వ తేదీ నాటి కాల్ డేటాను ముందు పెట్టి ప్రశ్నలు
- ఆ రోజున తాను జగన్ కలిసినట్టు వంశీ అంగీకారం
- అయితే, కిడ్నాప్ విషయాన్ని జగన్ వద్ద ప్రస్తావించలేదన్న వంశీ
- వంశీనే కిడ్నాప్ ప్లాన్ రచించారన్న మరో ఇద్దరు నిందితులు శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీపతి

కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయిన వైసీపీ నేత వల్లభనేని వంశీని పోలీసులు వరుసగా రెండో రోజు కూడా విచారించారు. తొలి రోజు పలు ప్రశ్నలకు తనకు తెలియదని, మర్చిపోయానని, గుర్తులేదని వంశీ సమాధానమిచ్చారు. దీంతో రెండో రోజు పోలీసు అధికారులు 12వ తేదీ నాటి కాల్ డేటాను ముందు పెట్టి కాస్తంత

వివరాలు 2లో..



## వంద పడకల ఆస్పత్రి.. మంగళగిరికే మణిహారం



మంగళగిరి లోని చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆస్పత్రి భవన నమూనాపై అధికారులతో ఆయన సమీక్షించారు.

వివరాలు 2లో..

## తమిళంలో మాట్లాడలేకపోతున్నా క్షమించండి..

- ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని అమిత్ షా వ్యాఖ్య
- అలాంటి గొప్ప భాషలో మాట్లాడలేనందుకు క్షమించాలని కోరిన అమిత్ షా
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోతుందని జోస్యం

వివరాలు 2లో..



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు అకౌంట్లో పడ్డయ్



ఉపాధి కూలీలకు మహాశివరాత్రి రోజు గుడ్ న్యూస్ . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఫిబ్రవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు జమ చేసింది. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో నిధులు జమ చేసింది ప్రభుత్వం. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ చేసింది.

వివరాలు 2లో..

## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

**స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా**

- మరోమారు సమావేశం కావాలని నిర్ణయం
- ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్ బొజ్జా
- తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న రాహుల్ బొజ్జా

వివరాలు 2లో..

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి





## పులివెందులలో రాజారెడ్డి కంటి ఆసుపత్రి ప్రారంభించిన జగన్

- ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో కంటి ఆసుపత్రి విస్తరణ
- ఆసుపత్రి ప్రారంభించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానన్న జగన్
- ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేయించుకున్న జగన్
- జగన్ కు ఎలాంటి కంటి సమస్యలు లేవన్న డాక్టర్

వివరాలు 2లో..

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-|| కు అనుమతి ఇవ్వండి..

ఢిల్లీ: హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-%××%కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-%××% కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# డ్రగ్స్ కేసు బయటికి తీస్తం

- మొదటి పేజి తరువాయి

సీఎం చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఅరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు.

**కమీషన్లు రావనే ఎస్ఎల్బీసీ పక్కకు..**

మాజీ సీఎం కేసీఆర్ కమీషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100% పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. టన్నెల్ లో చిక్కుకున్న వారిని బయటికి తీసుకొచ్చేందుకు జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్ లో 11 సంస్థలు పనిచేస్తున్నాయని వివరించారు.

**నిధులు తెస్తే కేంద్ర మంత్రులను సన్మానిస్తా**

తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. హైదరాబాద్ కు మెట్రో తీసుకొచ్చింది దివంగత కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి అని అన్నారు. మెట్రోను కేబినెట్ ముందుకు రాకుండా అడ్డుకున్నది కిషన్ రెడ్డి అని క్లారిటీ ఇచ్చారు.

**నా పాలన అద్భుతం**

తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు.

# నిమిషానికి 5 వేల లీటర్ల నీటి ఊట

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది జాడ ఇప్పటికీ దొరకలేదు. ఈ నెల 22న దుర్ఘటన జరిగిన తర్వాత నుంచి సైన్యం, నేవీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, బీఆర్‌వో, ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐ, ఎల్అండ్‌టీ తదితర ప్రఖ్యాత సంస్థల బృందాలు సహాయ చర్యలు కొనసాగిస్తూనే ఉన్నాయి. టన్నెల్‌లో ప్రతి నిమిషానికి ఐదు వేల లీటర్ల నీళ్లు ఊరుతుండటం, ఇప్పటికే భారీగా బురద, రాళ్లు మేటవేసి ఉండటంతో సహాయ చర్యలకు తీవ్ర ఆటంకంగా మారింది. కార్మికుల క్షేమంపై రోజురోజుకూ ఆందోళన పెరుగుతున్నా... ప్రభుత్వం వారిని ఎలాగైనా రక్షించాలని శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. గురువారం నుంచి సహాయ చర్యలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించింది.

**సహాయ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించేలా...**

ఘటన స్థలానికి చేరువలో సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్‌హోల్ మైనర్ బృందాలు... టన్నెల్‌లోని బురదలో కూరుకుపోయిన టీబీఎం పరిసరాల వరకు చేరుకున్నారు. బుధవారం గ్యాస్ కటింగ్, లోకోట్రైన్ ట్రాక్‌కు మరమ్మతు చేశారు. వెంటిలేషన్ ట్యూబ్‌ను కూడా సరిచేసేందుకు ప్రయత్నాలు చేశారు. అనూహ్యంగా ఊరుతున్న నీటిని భారీ మోటార్లతో తోడేస్తున్నారు. టన్నెల్ లోపల, బయటి ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలను బిగించారు. దీనివల్ల సహాయ చర్యలను ప్రత్యక్షంగా చూసేందుకు, పరిస్థితులను అంచనా వేసే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

**వివిధ ప్రాంతాల నుంచి అనుభవజ్ఞుల రాక**

సరిహద్దు ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) సీనియర్ అధికారి కర్నల్ పరిక్షిత్ మెహ్రాతోపాటు మాజీ డీజీ హర్పాల్‌సింగ్, మాజీ అడిషనల్ డీజీ పురుషోత్తం సైతం సొరంగాన్ని పరిశీలించారు. సరిహద్దుల్లో, కొండ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవమున్న వీరి సలహాలను తీసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి దోమలపెంటకు రప్పించారు. వారు ప్రమాదం జరిగిన ప్రదేశం, అక్కడి మట్టి స్వభావాన్ని పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

# దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ

- మొదటి పేజి తరువాయి

తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ నీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అన్నారు శ్రీధర్ బాబు. ఇప్పుడున్న విద్యా వ్యవస్థలోని లోపాల వల్ల పట్టాతో బయటకు వచ్చే విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా నైపుణ్యం ఉండటం లేదని.. ఈ గ్యాప్ ను ఫిల్ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకే పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేశామని అన్నారు. ఫార్మా రంగంలో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని... కాలుష్యం లేకుండా వీటిని టైర్ 2 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేస్తామని అన్నారు. వికారాబాద్, జహీరాబాద్ లో ఇప్పటికే స్థలాలను గుర్తించామని అన్నారు శ్రీధర్ బాబు. లగచర్లలో ఫార్మా పరిశ్రమలు కాకుండా పర్యవరణహిత పరిశ్రమల ను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వంపై ప్రజలు తెలిపే నిరసన, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని... అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని.. తెలంగాణలో యూఎస్ దిగ్గజ కంపెని ఆమ్జెన్, మరికొన్ని దిగ్గజ సంస్థలు రూ.5వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు శ్రీధర్ బాబు.

# పోసాని కృష్ణమురళి అరెస్టు

- మొదటి పేజి తరువాయి

ఆయన్ను అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం మైహోమ్ భూజా అపార్ట్‌మెంట్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ఓబులవారిపల్లె పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. పోసాని కృష్ణమురళి అరెస్టు సందర్భంగా బుధవారం రాత్రి అత్యంత నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పోలీసులకు ఆయన ఏ మాత్రం సహకరించలేదు.

**పోలీసుల్ని అడ్డుకున్న పోసాని..**

ఓబులవారిపల్లె పోలీసులు హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీసుల సహకారంతో పోసాని ఇంటికి చేరుకోగా.. పోలీసుల్ని చూసి ఆయన ఉలికిపాటుకు గురయ్యారు. తాము ఏపీ పోలీసులమని.. అక్కడ నమోదైన కేసులో అరెస్టు చేయడానికి వచ్చామని చెప్పగా.. పోలీసుల్ని పోసాని అడ్డుకున్నారు. వారితో వాగ్వాదానికి దిగారు. “మీరెవరో నాకు తెలీదు. నేను మీతో ఎందుకు రావాలి” అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని, ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాల్సి ఉందని, నోటీసులు పంపితే ఆరోగ్యం కుద%రి%్నటపడ్డాక పోలీసుల ఎదుట హాజరవుతానంటూ పెడసరంగా మాట్లాడారు. తాము చట్టప్రకారమే అరెస్టు చేయడానికి వచ్చామని, సహకరించాలని కోరినా వారిపై గట్టిగా మాట్లాడారు. మా ఇంట్లోకి మీరు ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. అరెస్టు చేయాల్సి ఉంటే తాము ఎక్కడికైనా వస్తామంటూ పోలీసులు సమాధానమివ్వగా.. వారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.

**నోటీసులు తీసుకోవడానికి నిరాకరణ**

పోసానిని అరెస్టు చేస్తున్నట్లు పోలీసులు నోటీసులు ఇవ్వగా.. అది తీసుకోవడానికి ఆయన నిరాకరించారు. తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని ఒకసారి, ఆహారం తిన్న తర్వాత సమాధానమిస్తానంటూ మరోసారి చెప్పారు. రౌడీయిజం చేయద్దని పోలీసులపై జులుం ప్రదర్శించారు. చివరికి పోసానిని అరెస్టు చేస్తున్నట్లు ఆయన భార్యకు నోటీసులివ్వగా దానిపై సంతకం చేయవద్దని పోసాని ఆమెతో చెప్పారు. చివరికి ఏదో రకంగా పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. వర్గ విభేదాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు.. వ్యవస్థీకృత నేరం అభియోగాలపై సినీ పరిశ్రమలో వర్గవిభేదాలు తలెత్తేలా, ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన నేత జోగినేని మణి రెండు రోజుల క్రితం ఇచ్చిన ఫిర్యాదుపై ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, వ్యవస్థీకృత నేరానికి పాల్పడడం వంటి అభియోగాలపై బీఎన్ఎస్‌లోని 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కేసు నమోదైంది. దీనిలోనే పోలీసులు పోసానిని అరెస్టు చేశారు. రాజంపేట కోర్టులో ఆయన్ను హాజరుపరచనున్నారు.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు.. పోలింగ్ కి ఏర్పాట్లు పూర్తి

- మొదటి పేజి తరువాయి

కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు. వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

## తమిళంలో మాట్లాడలేకపోతున్నా క్షమించండి..

ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని, అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని తమిళ ప్రజలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కోరారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో, తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. 2024 బీజేపీకి చారిత్రక ఏడాదిగా నిలిచిందని ఆయన అన్నారు. అదే సంవత్సరం నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని, మహారాష్ట్ర, హర్యానా, ఇటీవల ఢిల్లీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని తెలిపారు. కుటుంబ రాజకీయాలను, అవినీతి ని అంతం చేస్తూ 2026లో తాము విజయం సాధిస్తామని అన్నారు.

## వంద పడకల ఆస్పత్రి.. మంగళగిరికే మణిహారం

- మొదటి పేజి తరువాయి

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కలగా ఉన్న వంద పడకల ఆస్పత్రిని అత్యాధునిక వసతులతో దేశానికి రోల్‌మోడల్ గా తీర్చిదిద్దాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా, రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఉండాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆస్పత్రుల భవన నమూనాలను పరిశీలించి మార్పులు, చేర్పులు చేయాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని సూచించారు. సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పులివెందులలో రాజారెడ్డి కంటి ఆసుపత్రి ప్రారంభించిన జగన్

వైసీపీ అధినేత జగన్ నేడు సొంత నియోజవకర్గం పులివెందులలో పర్యటించారు. పులివెందులలో ఎల్వీ ప్రసాద్-వైఎస్ రాజారెడ్డి కంటి ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా జగన్ కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆయనకు కంటి సంబంధ సమస్యలేవీ లేవు డాక్టర్ నిర్ధారించారు. కాగా, పులివెందులలో ఇప్పటికే సేవలు అందిస్తున్న ఈ కంటి ఆసుపత్రిని మరింత విస్తరించారు. ఈ ఆసుపత్రి విస్తరణకు అవసరమైన స్థలాన్ని వైఎస్ రాజారెడ్డి ఫౌండేషన్ కేటాయించింది. అంతేగాకుండా, రూ.10 కోట్ల నిధులను కూడా సమకూర్చింది. దాంతో ఇక్కడ కంప్యూటరైజ్డ్ కంటి పరీక్షల యంత్రం, 25 వార్డులను ఏర్పాటు చేశారు. రోజుకు 5 వేల కంటి ఆపరేషన్లు నిర్వహించేలా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. కాగా, ఎల్వీ ప్రసాద్-వైఎస్ రాజారెడ్డి ఐ సెంటర్ ప్రారంభోత్సవంపై జగన్ ట్వీట్ చేశారు. రాజారెడ్డి కంటి ఆసుపత్రిని ప్రారంభించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో ఈ ఆసుపత్రిని విస్తరించారని, ఇందులో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని జగన్ వివరించారు. ఈ సందర్భంగా తన తండ్రి వైఎస్ స్మృతులు గుర్తుకొస్తున్నాయని, ఆయన కూడా పులివెందుల ఆసుపత్రిలో ప్రముఖ వైద్యుడిగా సేవలు అందించారని జగన్ పేర్కొన్నారు.

## వల్లభనేని వంశీని రెండో రోజూ ప్రశ్నించిన పోలీసులు.. 12న జగన్‌ను కలిసినట్టు అంగీకారం

- మొదటి పేజి తరువాయి

గట్టిగానే ప్రశ్నించడంతో వంశీ దిగొచ్చారు. 12వ తేదీన ఉదయం నుంచి రాత్రి వరకు మీరు తాడేపల్లిలోనే ఉన్నట్టు మీ ఫోన్ లొకేషన్ చూపిస్తోందని చెప్పడంతో ఆ రోజు తాను జగన్‌ను కలిశానని వంశీ అంగీకరించారు. కిడ్నాప్ విషయాన్ని మాత్రం జగన్ వద్ద ప్రస్తావించలేదని చెప్పారు. అయితే, మిగతా ప్రశ్నలకు మాత్రం తనకు తెలియదని చెప్పినట్టు తెలిసింది.

మరోవైపు, నిన్న రెండో రోజు ఇదే కేసులో అరెస్ట్ అయిన శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీపతిని కూడా పోలీసులు విచారించారు. వంశీ ఆదేశాల మేరకు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశామని, హైదరాబాద్, విశాఖపట్నం తీసుకెళ్లామని వారు అంగీకరించినట్టు తెలిసింది. అంతేకాదు, కిడ్నాప్‌కు ప్లాన్ రచించింది వంశీయేనని యతీంద్ర రామకృష్ణ, యర్రంశెట్టి రామాంజనేయులు చెప్పారని పేర్కొన్నారు. ఈ నెల 10న సత్యవర్ధన్‌ను కోర్టు వద్ద రామాంజనేయులు, వేణు, వేల్పుల వంశీ కలిసి కిడ్నాప్ చేసి నలుపు రంగు కారులో హైదరాబాద్‌లోని వంశీ ఇంటికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఆ తర్వాత మళ్లీ వంశీ ఆదేశాలతో అదే కారులో సత్యవర్ధన్‌ను వైజాగ్ తీసుకెళ్లి తొలుత హోటల్‌లో తర్వాత ఓ ఫ్లాట్‌లో ఉంచినట్టు అంగీకరించారు. కాగా, కోర్టు ఆదేశాలతో వంశీని జైలులో వెస్ట్రన్ కమోడ్, పడుకునేందుకు దిమ్మ ఉన్న సెల్‌కు మార్చారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు అకౌంట్లో పడ్డయ్

- మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత మండలి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు బ్రేక్ పడింది. అయితే ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్కవిజ్ఞప్తి చేసింది. దీంతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించిన ప్రభుత్వం. 66,240 మంది కూలీల ఖాతాల్లో 39.74 కోట్లు జమ చేసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు 50.65 కోట్లు చెల్లించింది ప్రభుత్వం . ఎన్నికల కోడ్ ముగియగానే మిగతా జిల్లాల్లో లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది ప్రభుత్వందేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. ఏడాదికి రెండు విడతలుగా రూ.12 వేలు ఇవ్వనుంది. ఒక సీజన్ కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డిబిటి పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను జమ చేస్తుంది ప్రభుత్వం.

## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

- మొదటి పేజి తరువాయి

రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) అనిల్ కుమార్ పాల్గొన్నారు. నేటి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంపై రాహుల్ బొజ్జా స్పందించారు. సమావేశం ఏర్పాటు చేస్తే ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే హాజరు కాలేదని ఆరోపించారు. తన వాదనలను రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరగా, తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

## మండల ప్రజలకు శివనామ శివరాత్రి శుభాకాంక్షలు




**ఫిబ్రవరి 26,(సీ కే న్యూస్)**చేగుంట మండల్ పరిధిలోఉన్న అన్ని గ్రామాల ప్రజలకు, నవ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపినవారు చేగుంట కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, సంద్రుగు శ్రీకాంత్ వారు మాట్లాడుతూ ముఖ్యంగా దేశవ్యాప్తంగా శివరాత్రి ప్రసిస్తమైనది శివుని భక్తులు భక్తిశ్రద్ధలతో శివుని పూజిస్తూ ఉపవాసంలో ఉంటే, శివనామం జపిస్తూ తపస్సు యోగ ధ్యానం అభ్యసంతో క్రమంగా జీవితంలో ఉండాలని, మంచి చేయడానికి ముక్తి పొందిదానికి, రోజంతా ఉపవాసంతో ఉంటూ రాత్రంతా జాగారంతో నిష్ఠంగా గుడిలలో భజ బజంత్రీలతో శివనామాన్నిపాటలతో ఇష్టంగా చేస్తారు ప్రతి ఒక్కరు ఆత్మశుద్ధిని పరివర్తన కలిగి ఉండాలని, ఈ శివరాత్రి మహోత్సవాలు దేవుని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు మరొకసారి చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు చేగుంట పట్టణ ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు,

## నవ మహాశివరాత్రి మహోత్సవాలు





**ఫిబ్రవరి 26 ( సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట మండల్ రాంపూర్ గ్రామాలలో ఉన్న శివాలయం దగ్గర ఆలయ కమిటీ చైర్మన్, కశబోయిన భాస్కర్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద వేద పండితులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయాల వద్ద ఉదయం నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతో క్యూ లైన్ లో ఉండి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు.ఆలయంలో ఉన్న శివాలయం వద్ద వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు, స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి వారి బృదం అన్ని ఏర్పాట్లు చేశారు.

## మోతెగడ్డ వీరభద్రుడికి రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలు.

- అందజేసిన తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ దంపతులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 26,**బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్–నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ... శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 26,**గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రేస్ బుచ్చిరెడ్డి .**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 26.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచన పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లానాయకులు రేసు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రజలందరికీ ఎల్లవేళలా శివునీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఆయన మాట్లాడినా.



## మహాశివరాత్రి మహోత్సలో పాల్గొన్న అయిత పరం జ్యోతి కుటుంబ సభ్యులు



**ఫిబ్రవరి 26 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని శివాలయం దగ్గర మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద వేద పండితులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు అయిత పరంజ్యోతి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక నిర్వహించారు, ఆలయాల వద్ద ఉదయం నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతో క్యూ లైన్ లో ఉండి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. చేగుంట పట్టణ కేంద్రం లో ఉన్న శివాలయం వద్ద వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు, స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు,పాల్గొనారు చేగుంట మండలం లోని ప్రతి గ్రామంలో ఉన్న శివాలయం దగ్గర చేగుంట పోలీస్ లు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలోని శివాలయం లో మహా శివరాత్రి పూజల్లో పాల్గొన్న కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ )ఫిబ్రవరి 26,**పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం కేశవాపురం గ్రామాలలో ప్రసిద్ధి చెందిన దేవాలయం గా కీర్తించబడుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన, శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, లక్ష్మీదేవిపల్లి పంచాయితీలోని శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయాలలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజల్లో లిరాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, గంధం సతీష్, బానోత్ బాలాజీ, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి సందర్భంగా అమ్మవారు ఉత్సవాలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 26 :** శివరాత్రి సందర్భంగా అమ్మవారు ఉత్సవాల వన్ టౌన్ సి.ఐ.జి .డి . బాబు, ప్రముఖ సంఘ సేవకులు వేణుగోపాల్ ఉత్సవాలను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వాడ వీధి నుండి, పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ గుడి వరకు అమ్మవారు ఉత్సవాలను చోడి పిల్లి అప్పారావు, చోడి పిల్లి పార్వతి ఈ ఉత్సవాలన నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో దుర్గాలమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ .**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్ మాట్లాడుతూ. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రజలందరికీ ఎల్లవేళలా శివునీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఆయన మాట్లాడినా.




## శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఐటీడీఏ పిఓ దంపతులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 26,** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐటిడిఏ ప్రాంగణంలోని శివాలయంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు దర్శించుకున్నారు.

బుధవారం శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శివాలయం పూజారులు నీలకంఠ శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేట్ క్వాలిటీ జియం గా మేకల కనకయ్య.



● ఘనంగా సన్మానించిన1979-80 బ్యాచ్ పూర్వా విద్యార్థులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 26,** కొత్తగూడెం కూలీలైన్ హై స్కూల్ 1979 ,1980 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులలో మేకల కనకయ్య క్వాలిటీ జనరల్ మేనేజర్ గా సింగరేణి నందు ప్రమోషన్ తీసుకున్న సందర్భంగా వారిని ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తోటి స్నేహితుడు ఎంత గొప్ప స్థాయికి ఎదగడం మాకు చాలా సంతోషం గా ఉందని ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన పూర్వ విద్యార్థులు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా క్వాలిటీ జిఎం మేకల కనకయ్య జ్యోతి దంపతులను వారి నివాసం రైటర్ బస్తీలో వారికి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన పూర్వా విద్యార్థులు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య వెంకటేశ్వర్లు బాలిశెట్టి సుందర్ రాజు, సత్యనారాయణ సూర్యనారాయణ శంకర్ నారాయణ గాజసలావుద్దీన్ రవి డాంగే ఇబ్రహీం మిత్రులు తదితరులు పాల్గొనినారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం.

● మండలాల వారీగా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు తాసిల్దార్ అద్దంకి నరేష్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 26,** పినపాక మండలం లో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టుగా తెలిపారు. పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే కొత్తగూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 247,చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వరావుపేట 47, దమ్మపేట 76, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 218, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారు.

# గూడు చెదిరిన పేదరికం

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



**సీ కే న్యూస్ :**మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గుంనేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం రూపాయి రూపాయి కూడా బెట్టి చిన్న రేకుల ఇల్లు నిర్మాణం చేసుకొని జీవన సాగిస్తున్న తరుణంలో కరెంట్ షాట్ సర్క్యూట్ అయ్యి ఉన్న చిన్న కాళీ బుడిదైయింది కట్టుకున్న బట్టలు తప్ప ఏమీ మిగలలేదు దయ హృదయులు మీరు చేసే చిన్న సాయం ఆ కుటుంబాన్ని నిలబెడుతుంది దయచేసి మీకు తోచినంత సహాయం వస్తు రూపేణా అయిన నగదు అయిన మీ వంతు సహాయాన్ని అందించగలరని కోరారు స్పందించిన రెడ్ క్రాస్ సభ్యుడు పొన్నాల ఉమెశు జిల్లా కార్యవర్గనికి తెలిపి బాధిత కుటుంబాలకు సహాయం చేయాలని కోరారు స్పందించినజిల్లా కార్యవర్గం బాధిత కుటుంబానికి ఒక తాప్లయింట్,ఒక ఉన్ని దుప్పటి, వంట పాత్రలు, 2 చీరలు, 2 పంచలు ,20 రోజులకు సరిపడ నిత్యావసర సరుకులు అందచేశారు ..

ఈ కార్యక్రమంలో చైర్మన్ పి. వర ప్రసాద్ ,కోశాధికారి ఎం వెంకట రెడ్డి, పొన్నాల ఉమెశు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మిగిలిన దయాహృదయులు స్పందించి ఆకుటుంబాన్ని ఆదుకోవాలి కోరారు ఫోన్ పే, గూగుల్ పే, 8341842417

# భీమ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన.

● వంగపల్లి శ్రీనివాస్ గుప్తా కుటుంబ సభ్యు లు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి26.**మండల పరిధిలోని సంగం గ్రామంలో శ్రీ శ్రీ సంఘమేశ్వర భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహొూత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు హొూమాలు, అర్చనలు కళ్యాణ మహొూత్సవం వైభవంగా నిర్వహించినారు.

కమిటీ అధ్యక్షులు వెల్దుర్తి గిరిధర చారి మాజీ సర్పంచ్ కీసారి రాంరెడ్డి మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ తాడూరి యాదగిరి, జిల్లా నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, మండల నాయకులు తానేష్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి వరికుప్పల మల్లేశం కీసరి మల్లారెడ్డి సురకంటి మురళీధర్ రెడ్డి మంద నరసింహ బజారు శివ నంద చారి పంతులు,వంగపల్లి శ్రీనివాస్ గుప్తా మరియు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. మీడియాతో గిరిధర్ ఆచారి మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహొూత్సవాన్ని దిగ్విజయం చేయాలని కోరుకున్నారు

# నూతనకల్ లో శ్రీ నాగకమలేశ్వర ఆలయంలో అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పూజలో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ సభ్యురాలు మట్ట రాగమయి దయానంద్.



ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలు మరియు యువత శాలువాతో సన్మానించిన గ్రామ యువత



**తల్లాడ ఫిబ్రవరి 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నూతనకల్ గ్రామంలో కొలువైవున్న శ్రీ నాగకమలేశ్వర ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యులు మట్ట రగామాయి దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .

అనంతరం కమిటి సభ్యులు, మరియు అడపా అనిల్ ,గణేషులరవి ,వంశీ, వెంకటయ్య , చేడేవెంకన్న మట్ట రాగమాయి దయానంద కి శాలువా కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా విచ్చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ గారికి ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఇందులో పాల్గొన్న కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీరజ చౌదరి గారు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ గారు, బాబు గారు, కిరణ్ గారు,రాయలరాము గారు, గుర్రం శ్రీను అన్న ,గోగులా వెంకటయ్య గారు, వరికొల్లి రమేష్,సూరినారాయణ మొదలైనా వారు పాల్గొన్నారు .

యూత్ విభాగం నుండి తోట శ్రీకాంత్, వరికొల్లి వంశీ, గాంధీ,మధు,వీరబాబు, భారత్ బాబు ,శ్రీకాంత్, లక్ష్మన్, ప్రసాద్, రవీంద్ర మొదలైన వారు పాల్గొన్నారు...

# కలకోడిమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..

నాగబంధకంను అందించిన దాతలను సన్మానించిన చైర్మన్ దిరిశాల దాసురావు..



**తల్లాడ ఫిబ్రవరి 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ సహిత కలకోడిమేశ్వర దేవాలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గంధం నారాయణ, సీతామహాలక్ష్మి దంపతుల చిన్న కుమార్తె శ్రీలక్ష్మి, నాగబాబు దంపతులు 50 వేలు విలువ చేసే నాగబంధకంను బహుకరించారు. అనంతరం నాగబంధకంను అందించిన దాతలను చైర్మన్ దాసురావుతో పాటు గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం వైభోగమేతంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గోళ్ళ శ్రీనివాసరావు, కోటేశ్వరమ్మ దంపతులు తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, వడ్డే కృష్ణవేణి, చెరుకుపల్లి పుష్పావతి, దిరిశాల చిన్న నరసింహారావు, దిరిశాల బాబు, వడ్డే వెంకటేశ్వరరావు, గోళ్ళ ఐతం రాజు, కొత్తపల్లి పిచ్చయ్య, సాధం చిన్న వెంకటి, కొత్తపల్లి వీరస్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా మరియు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు జక్కజంగారెడ్డి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 26.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచన పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లానాయకులు జక్కజంగారెడ్డి మాట్లాడుతూ.

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రజలందరికీ ఎల్లవేళలా శివునీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఆయన మాట్లాడినా.

# శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**ఫిబ్రవరి 26 (సి కె న్యూస్) చేగుంట:**మహా శివరాత్రి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండలం శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య రాజిరెడ్డి స్వాగతం పలికారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి అనుగ్రహం అందరికీ లభించాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర దేవాలయానికి విరాళం.....



**పెబ్బేరు మున్సిపాలిటీ ఫిబ్రవరి/ 26 ( సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపాలిటీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి విరాళంగా పెబ్బేరు కు చెందిన రిటైర్డ్ పి. సాయి బాబా (బ్యాంక్) 50 వేల రూపాయలు గుడి నిర్మాణానికి అందజేయడం జరిగింది. విరాళం అందజేసిన వారి వారి కుటుంబానికి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ.. కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు గొనేల వెంకటేష్,శివ కుమార్ ,హేమారెడ్డి,నాగేశ్వర్ , మైసుర్, వెంకటేష్, నరసింహ, శివ స్వాములు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేద్దాం



**కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగాపురం బి.రాంచంద్రారెడ్డి**

**పెబ్బేరు ఫిబ్రవరి26 (సి కే న్యూస్)**వచ్చే నెల 2న వనపర్తి కి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నట్లు పెబ్బేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగాపురం బి.రాంచంద్రారెడ్డి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.వనపర్తి పట్టణ కేంద్రంలోని రూ.500 కోట్లతో లోన్ మేళా,జాబ్ మేళాస్కిల్ డెవలప్ మెంట్ మేళాలకు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.రాంచంద్రారెడ్డి కోరారు.

# శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా, సంఘం భీమ లింగం సంగమేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి26.**మండల పరిధిలోని సంగం గ్రామంలో శ్రీ శ్రీ సంఘమేశ్వర భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహొూత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు హొూమాలు, అర్చనలు కళ్యాణ మహొూత్సవం వైభవంగా నిర్వహించినారు.

కమిటీ అధ్యక్షులు వెల్దుర్తి గిరిధర చారి మాజీ సర్పంచ్ కీసారి రాంరెడ్డి మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ తాడూరి యాదగిరి, జిల్లా నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, మండల నాయకులు తానేష్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి వరికుప్పల మల్లేశం కీసరి మల్లారెడ్డి సురకంటి మురళీధర్ రెడ్డి మంద నరసింహ బజారు శివ నంద చారి పంతులు,వంగపల్లి శ్రీనివాస్ గుప్తా మరియు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. మీడియాతో గిరిధర్ ఆచారి మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహొూత్సవాన్ని దిగ్విజయం చేయాలని కోరుకున్నారు

# కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్న పవన్ వ్యాఖ్యలు అక్షరసత్యం : మాజీమంత్రి ప్రత్తిపాటి.

కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు ప్రత్తిపాటి పుల్లారావు.
రైతుల సంతోషం, వ్యవసాయం పురోగతి గురించి చంద్రబాబు ఆలోచించినంతగా మరెవరూ ఆలోచించరు : పుల్లారావు





**చిలకలూరిపేట సి కే న్యూస్ :** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజల మనసులో మాటే చెప్పారని, కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నది ఆయన కోరిక మాత్రమే కాదని, రాష్ట్రప్రజల అభీష్టం కూడా అదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించి, అన్నదాన శిబిరాలు.. విద్యుత్ ప్రభలను ప్రారంభించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నాక మాజీమంత్రి మీడియాతో మాట్లాడారు. కోటప్పకొండ తిరునాళ్లకు తరలివచ్చే లక్షలాది భక్తులకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, 2 నెలల ముందునుంచే అన్నిశాఖలు తిరునాళ్ల ఏర్పాట్లపై దృష్టి పెట్టాయని మాజీమంత్రి తెలిపారు. త్రికోటేశ్వరస్వామి అనుగ్రహం.. ఆశీస్సులకోసం భారీగా భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందన్న ఆయన, విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ చూసుకొని అందరూ జాగ్రత్తగా ఇళ్లకు వెళ్లాలని సూచించారు. అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జగన్, వైసీపీ గురించి చెప్పిన మాటలన్నీ అక్షరసత్యాలని, కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలు కచ్చితంగా నిజమవుతాయని, రాష్ట్రప్రజల మనస్సుల్లో కూడా అదే ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసీపీ ఎన్నికుత్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు కూటమిప్రభుత్వంపై ఉంచిన విశ్వాసం, నమ్మకాన్ని కోల్పోరని పుల్లారావు తెలిపారు. ప్రజలు మరోసారి జగన్ గారడీ చేష్టలను, మాయమాటలను నమ్మి, ఆయన దుర్మార్గపాలనకు బలికావడానికి సిద్ధంగా లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రాష్ట్ర రైతాంగంతో పాటు, వ్యవసాయాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనని, అందరి కడుపు నింపే అన్నదాత గురించి ఆయన ఆలోచించినట్టుగా మరెవరూ ఆలోచించరని మాజీమంత్రి తెలిపారు. శివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు విచ్చేసే భక్తుల ఆకలి తీర్చడానికి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతలు చిలకలూరిపేట–కోటప్పకొండ మార్గంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. మిర్చిరైతుల సమస్యలు, వారి కష్టాలు చంద్రబాబుకు తెలుసునని, గతంలో కూడా ధరతగ్గితే ప్రభుత్వం నుంచి క్వింటాకు రూ.1500వరకు అదనంగా అందించారని, మద్దతు ధరకు మిర్చికొనేలా చర్యలు తీసుకున్నారని పుల్లారావు చెప్పారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ఏ ఒక్క రైతుగురించి ఆలోచించలేదని, ఆఖరికి ధాన్యం కూడా కొనకుండా వరిరైతుల్ని మోసగించాడన్నారు. భక్తుల కోసం కోటప్పకొండ వద్ద కాకతీయ సేవ సమితి, మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు గారు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిలకలూరిపేట నియోజక పరిధిలో జనసేన పార్టీ, రోటరీ క్లబ్, శాలివాహన సంఘం, రోటరీ క్లబ్ ఆఫ్ పండరిపురం, మల్లెల బుచ్చయ్య చారిట్రబుల్ ట్రస్ట్, రైస్ ఆర్గనైజేషన్, షిరిడి సాయి ట్రస్ట్, ఎల్ఐసి వాసుదేవ్, తోట కృష్ణమూర్తి, తోట బ్రహ్మ స్వాములు, బైరా కోటేశ్వరరావు, 38వ వార్డు మహిళా నాయకురాలు సుజాత తదితరులు ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించటం జరిగింది. అన్నదానం చేపట్టిన నిర్వాహకుల్ని, సేవా సంస్థల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు పుల్లారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, కనమార్లపూడి రమేష్, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, పిల్లి కోటేశ్వరరావు, గట్టినేని విజయ్ సాయి తదితులున్నారు.

## ఎస్సై, సిబ్బందిని పెంచాలంటూ వినతి

**సత్యవేదు, ఫిబ్రవరి 26 సి కే న్యూస్ :** సత్యవేదు శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత వేధిస్తోంది ఈ కారణంగా సకాలంలో ఫిర్యాదు దారులకు న్యాయం జరగకపోగా, కొన్ని కేసుల్లో రిమాండ్ పంపే విషయంలోనూ అసాధారణమైన నిర్లక్ష్యం జరుగుతోందని శ్రీ సిటీ పరిధి గ్రామస్తులు, బాధితులు వాపోతున్నారు గతంలో సత్యవేదు శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్లో ఇద్దరు ఎస్సైలు ఉండేవారు. ప్రస్తుతం ఒక్క ఎస్ ఐ తోనే స్టేషన్ నడుస్తోంది ఇక్కడ పరిశ్రమలు దశల వారీగా పరుగులు పెడుతున్న నేపథ్యం, గ్రామాల్లో ఆర్థిక ప్రగతి బాగా పెరుగు తోంది అందువల్ల ప్రతి చిన్న విషయానికి కొందరు ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు ఇటీవల ఏకంగా పోలీసులపై దాడి చేసిన కేసులో నిందితులను కోర్టుకు హాజరు పరచకుండా తాసిల్దార్ ఎదుట హాజరు పరిచి పోలీస్ శాఖ పై ప్రజల మధ్య విమర్శలు పాలైన సంఘటన ఇక్కడ ప్రజలు తరచూ నెమరు వేసుకుంటూ వస్తున్నారు ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశ్రమలు, పారిశ్రామిక ప్రగతి ఇతర కారణాలను గుర్తించి అదనంగా ఎస్సైలను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ హైటెక్ పోలీస్ స్టేషన్కు మొత్తం ఆరు ఎస్ఐ పోస్టులు ఉన్న విషయాన్ని గుర్తుంచుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అదనంగా మరో ఎనిమిది మంది కానిస్టేబుల్ లను నియమించాల్సిన అవసరం ఉంది దీనికి తోడు జిల్లా ఎస్పీ శ్రీ సిటీ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ పని తీరుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటే ఇబ్బందులు ఉండవని కూడా గ్రామస్తులు, పరిశ్రమల నిర్వాహక ప్రతినిధులు కోరుతున్నట్లు సమాచారం

## చిలకలూరిపేట నియోజకవర్గ శాలివాహన కుమ్మరి ప్రజాపతి సంఘం ఆధ్వర్యంలో

పట్టణంలోని నరసరావుపేట రోడ్డు బ్యాంక్ కాలనీ వద్ద కోటప్పకొండ యాత్రికుల కొరకు ఏర్పాటు చేసిన అల్పాహార శాలను ప్రారంభించి, ఆహారాన్ని వడ్డించిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ గారు...



**చిలకలూరిపేట: ఫిబ్రవరి 26 సి కే న్యూస్ :** ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లినిడమానూరి హనుమంతరావు గారు,వినుకొండ అక్కయ్య మాస్టారు గారు,నాంపల్లి రమేష్ గారు,ప్రత్తిపాడు నాగరాజు గారు,నాంపల్లి రామారావు గారు,నాంపల్లి బాబు గారు,గన్నవరపు చందు గారు.తదితరులున్నారు



**గంగాధర్ నెల్లూరు సి కే న్యూస్ :** గంగాధర్ నెల్లూరు మండలం లో మార్చి 1 వ తేదీ పెన్షన్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యాటీస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారితో కలిసి సభ స్థలాన్ని మరియు హెలిప్యాడ్ ను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు(ఎమ్మెల్యే) డాక్టర్ వి ఎం థామస్ గారు

## త్రికోటేశ్వర స్వామి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం: మిత్ర సర్వీస్ సొసైటీ సభ్యులు.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 26 సి కే న్యూస్ :** కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన త్రికోటేశ్వర స్వామి భక్తులకు మిత్ర సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మిత్ర సర్వీస్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో పేరుగాంచిన కోటప్పకొండకు వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారని ఆకలితో ఎటువంటి ఇబ్బందులు పడకూడదని, గత మూడు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని, ఈ ఏడాదికి పలువురు దాతల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తమకు సహకరిస్తున్న వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర సర్వీస్ సొసైటీ సభ్యులు,పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా మరియు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.



యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం కురుమ .

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం కురుమ మాట్లాడుతూ. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రజలందరికీ ఎల్లవేళలా శివునీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఆయన మాట్లాడినా.

## చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పత్రికా విలేకరుల సమావేశం లో రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ మాట్లాడుతూ...



**సి కే న్యూస్ :** మచ్చలేని నాయకుడు మా గురుజాల జగన్ మోహన్.
ప్రజా సేవ కోసమే ఆయన రాజకీయాలకు వచ్చారే తప్ప.. మీలా కేసులు మాఫీకో.. ఇంకోదానికో రాజకీయాల్లోకి రాలేదని విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.
వైయస్ జగన్ గురించి నిజాలు మాట్లాడితే ఉలుకెందుకు.. ఎన్నికల తర్వాత జగన్ అసెంబ్లీకి ఎందుకు రాలేదో చెప్పగలరా? జగన్ ప్రజలకు అంతా మంచి చేసి ఉంటే 11 సీట్లు ఎందుకు వచ్చాయి?
2024 ఎన్నికల్లో అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడుని, కూటమి ప్రభుత్వ హామీలను ప్రజలు నమ్మారు కాబట్టే అఖండ మెజారిటీతో గెలిపించారు. ఈవీఎంల మీద నెపం వేసే ముందు 2019లో ఇదే ఈవీఎంలతో మీరు అధికారంలోకి వచ్చారన్న విషయాన్ని మర్చిపోయారా?
బి ఎన్ రాజసింహులుఏ దొరబాబు (మాజీ శాసనమండలి సభ్యులు) మాట్లాడుతూ...
కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చిత్తూరు నుంచి ప్రారంభించిన మొత్తం 36 బస్సులు చిత్తూరు కేంద్రంగానే సేవలు అందిస్తున్నాయని మీరు గుర్తించాలి. మీ హయాంలో ఎన్ని బస్సులు ప్రారంభించారో ప్రజలను అడిగితే చెప్తారు.
కూటమి ప్రభుత్వంలో అధికారులంతా వారి విధులను వారు స్వేచ్ఛగా నిర్వహిస్తున్నారు. చిత్తూరులో ఏదో అరాచకాలు చేస్తున్నట్టు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు, అరాచకాలు చేసేది ఎవరో చిత్తూరు ప్రజలకు తెలుసనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.
విజయానంద రెడ్డి అనేక కేసులున్న వ్యక్తి.. స్వచ్ఛమైన మా ప్రజా నాయకుడు గురజాల జగన్ మోహన్ ను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి.
కటారి హేమలత చూడ చైర్ పర్సన్ మాట్లాడుతూ..
ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం గురించి మాట్లాడే ముందు.. గత ప్రభుత్వం ఆర్టీసీని ఎంత నష్టాల్లోకి తీసుకెళ్ళింది అన్న విషయాన్ని గుర్తించాలి. ఈ లెక్కలు బయట తీసే పనులో ప్రభుత్వం ఉంది. ఆర్టీసీని గత ప్రభుత్వం ఎలా నిర్వీర్యం చేసిందో త్వరలో తెలుస్తుంది. ఏపీలో ఉచిత బస్సు త్వరలోనే అమలు చేస్తాం.
అట్లూరి శ్రీనివాసులు బిజెపి నాయకులు మాట్లాడుతూ..
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. చిత్తూరులో జరిగిన అభివృద్ధిని ఒకసారి కన్నులు తెరిచి చూడాలని కోరుతున్నాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేశాం. చిత్తూరు అర్బన్ లో సుమారు రూ.10 కోట్లు, గుడిపాల మండలంలో రూ.7 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఇటీవల ప్రారంభించామన్న విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి.
గత వైకాపా ప్రభుత్వంలో కనీసం ఒక రోడ్డైనా వేశారా? గ్రామాల్లో కనీసం మట్టి రోడ్డు వేయలేదు? ఒక్క ప్రారంభోత్సవం చేసినట్టు చెప్పుకునే దమ్ముందా?
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్, రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ కన్వీనర్ త్యాగరాజన్, నాయకులు, గుడిపాల బాలాజీ, దుర్గా చౌదరి, శేషాద్రి నాయుడు, ఆనంద్, సీఎం విజయ, తదితర నాయకులు పాల్గొన్నారు..

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల శివరాత్రి పూజలు



**ఒంగోలు ఫిబ్రవరి 26 సి కే న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని సంతపేట ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో కుటుంబ సమేతంగా పాల్గొన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు .ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ప్రజలపై ఆ పరమేశ్వరుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ.. ప్రకాశం జిల్లా ప్రజలందరకీ “మహా శివరాత్రి” శుభాకాంక్షలు తెలియచేశారు.
తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు.

## మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం అభిషేక పూజలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.

**ఫిబ్రవరి 26 సి కే న్యూస్ :** ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభస్వాగతం పలికారు .
అభిషేక పూజ అనంతరం సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు
ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ఈవో, అర్చకులు,ఉత్సవ కమిటీ సభ్యులు.
మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకుని విశేషంగా వచ్చేటటువంటి భక్తులకు త్వరితగతిన దర్శనం వారికి తీర్థప్రసాదాలతో పాటుగా, త్రాగునీరు, అన్నప్రసాద వితరణలు చేపట్టాలని ఆదేశించిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారు.

## భారీ డిమాండ్లతో భార్యా బాధితుల సంఘం

## 15 ఏళ్ల కిందట పురుడు

సమాజంలో ఇటీవల భార్యాబాధితుల సమస్యలపై చర్చ జరుగుతోంది. భార్యలకు ఏ సమస్యల వచ్చినా.. వారి తరపున నిలబడేందుకు మహిళా సంఘాలు ఉన్నాయి. భర్తలకు వచ్చిన సమస్యలను తీర్చేందుకు ఏ సంఘం ముందుకు రాదు. ఈ నేపథ్యంలోనే భార్యాబాధితుల సంఘం ఏర్పడింది.దేశంలోని మొదటి సారిగా భార్యాబాధితుల సంఘం 2010లో ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో పురుడు పోసుకుంది. అనంతరం దేశవ్యాప్తంగా విస్తరించింది. తాడేపల్లిగూడెం, నందిగామ, హైదరాబాద్, ఖమ్మంలో బలమైన కమిటీలతో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2010లో 35 మందితో భార్యా బాధితుల సంఘం ఏర్పడింది. ఈ సంఘంలో ప్రస్తుతం సుమారు 10 వేల మంది వరకు సభ్యులు ఉన్నారు. 25 మంది క్రియాశీలకంగా కోర్ కమిటీగా ఏర్పడి సంఘం తరపున న్యాయం కోసం గళం విప్పుతున్నారు. అమెరికా , మలేషియా, దుబాయ్‌ల నుంచి కూడా భార్యా బాధితులు ఫోన్‌లో సంప్రదిస్తున్నారని.. జాతీయ అధ్యక్షుడు జి.బాలాజీ రెడ్డి తెలిపారు. భార్యా బాధితుల రక్షణ కోసం చట్టాలు రావాల్సిందేనని అంటున్నారు. గౌరవం కోల్పోతున్నామని, మనశ్శాంతి ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, తప్పు లేకుండా పరిహారాలు కోరవద్దని అన్నారు. తమ ఆస్తులకు తమను దూరం చేస్తున్నారని, భార్యలతో ఇబ్బంది పడే భర్తల తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

13 డిమాండ్లు..

1. భార్యలు ఎన్ని రకాల కేసులు పెడితే అన్ని రకాల కేసులకు.. భర్తలు, భర్తల కుటుంబాలందరికీ కూడా కౌన్సెలింగ్‌లు ఇచ్చి సరైన న్యాయం జరిగేలా చూడాలి.

2.భార్యలు ఎన్ని రకాల కేసులు పెడితే అన్ని రకాల కేసులకు హాజరుకావాలి. అలా రెండుసార్లు హాజరుకాని పక్షంలో ఆ కేసులను పూర్తిగా రద్దు చేయాలి.

3.498 (ఏ) గృహ హింస కేసు పెట్టిన ఏడాది తరువాత కేసు తేలినా, తేలకపోయినా కోర్టు విడాకులు మాంజూరు చేసి.. రెండో వివాహానికి అనుమతి ఇవ్వాలి.

4.498 (ఏ) గృహ హింస తప్పుడు కేసు అని తేలితే.. భార్య, భార్య తల్లిదండ్రులకు మూడేళ్ల జైలు శిక్ష, భర్తలకు నష్టపరిహారం, పరువు మర్యాదలు ఇప్పించాలి.

5.ఎంసీ, డీవీసీ (డొమెస్టిక్ వైలన్స్)లను చట్టం నుంచి పూర్తిగా రద్దు చేసి.. పెండింగ్‌లో ఉన్న కేసులను రద్దు చేయాలి. జైలు శిక్షలు అనుభవిస్తున్న వారిని వెంటనే విడుదల చేయాలి.

6. పూర్వం ఈ కేసుల వల్ల నష్టపోయిన వారికి భార్యలతో ఆ నష్టపరిహారాన్ని ఇప్పించాలి. ఏడాది పాటు భార్యలకు, భార్యల తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించాలి.

7. గృహ హింస కేసు పెట్టిన తరువాత.. భార్యా భర్తలిద్దరి శాంపిల్స్ డీఎన్ఏ టెస్ట్‌లకు పంపాలి.

8. భార్యలు కేసులు పెట్టిన తరువాత ఒక వేళ పిల్లలు ఉంటే.. భార్యల వద్ద నాలుగు రోజులు, భర్తల వద్ద మూడు రోజులు ఉండేటట్లు అనుమతి ఇవ్వాలి.

9. భర్తలు అవసరం లేదని వెళ్లిన భార్యలకు నష్టపరిహారం చెల్లించకూడదు.

10. భార్యలు పెట్టిన కేసుల వల్ల భర్తలకు ఉద్యోగాలు పోకుండా చూడాలి. భర్తలు, వారి తల్లిదండ్రులు కష్టపడి సంపాదించుకున్న ఆస్తిపాస్తులు భార్యా పిల్లలకు చెందకూడదు.

11. పెళ్లి అయిన ఏడాది తరువాత నుంచి భార్యలు పుట్టింటికి చూడటానికి వెళ్తే.. నెల రోజుల లోపు భర్తల దగ్గరకు రావాలి. అలా రాకపోతే భర్తలకు విడాకులు మంజూరు చేయాలి.

12. భర్తల దగ్గర నుంచి భార్యలు విడాకులు తీసుకున్న తరువాత.. భార్యలు, పిల్లలు భర్తల ఇంటి పేర్లను ఎటువంటి వాటిలో ఉపయోగించకూడదు. అలా ఉపయోగించిన పక్షంలో కోర్టు శిక్ష విధించాలి.

13. మహిళలకు ఎటువంటి చట్టాలు, పథకాలు ఇచ్చారో.. అలాంటి చట్టాలు, పథకాలు పురుషులకు కూడా ఇవ్వాలి.

## 15 వేల మంది ఉద్యోగుల సర్దుబాటు షురూ...

**నెల్లూరు, ఫిబ్రవరి 26,** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల్లో అదనపు సిబ్బంది లెక్క తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల్లో 15,498 మంది సిబ్బంది అదనంగా ఉన్నట్టు గుర్తించారు. సచివాలయాల్లో జనాభా ప్రాతిపదికన ఎంత మంది పనిచేయాలో ఇప్పటికే ఖరారు చేవారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో 12,126 మంది అదనంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల్లో 3,372 మంది ఉన్నారు.సచివాలయ సిబ్బందిని వారి ఆసక్తి మేరకు విధులు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన సచివాలయ ఉద్యోగులను డిప్యూటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తోంది. మరోవైపు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంపై ఉద్యోగులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయడంతో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం చేసి వాటిని పరిష్కరించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తారు.ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో అదనంగా పనిచేస్తున్న ఉద్యోగుల్లో డిజిటల్ అసిస్టెంట్లు 173, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు 414, గ్రామ మహిళా పోలీసులు 2107మంది, వీఆర్వోలు 2899, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు గ్రేడ్ 3- 4,722, అగ్రికల్చర్ హార్టి కల్చర్, సెరి కల్చర్ అసిస్టెంట్లు 1154, ఎనర్జీ అసిస్టెంట్లు 405, వెటర్నరీ, ఫిషరీస్ అసిస్టెంట్లు 252 మంది ఉన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాల్లో వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్యదర్శులు 37, మహిళా పోలీసులు 913, వార్డు రెవిన్యూ కార్యదర్శులు 1006, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు 1336, వార్డు, ఎనర్జీ కార్యదర్శులు 80 మంది ఉన్నారు. వీరిలో ఇప్పటికే కొందరిని పట్టణ ప్రణాళిక శాఖకు తరలించారు.గ్రామ, వార్డు సచివాలయాలను మూడు క్యాటగిరీలుగా విభజించారు. 2500లోపు జనాభా ఉన్న సచివాలయాలను ఏ క్యాటగిరీలో, 2501 నుంచి 3500 లోపు జనాభాను బీ క్యాటగిరీగా, 3501పైగా జనాభా ఉన్న వాటిని సీ క్యాటగిరీలో చేర్చారు. 2500లోపు జనాభా ఉంటే ఆరుగురు ఉద్యోగుల పనిచేయాల్సి ఉంటుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 3015 గ్రామ సచివాయాలు, 547 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం 3562 సచివాలయాల్లో 2500లోపు జనాభా ఉంది.2501 నుంచి 3500 జనాభా ఉన్న సచివా?లయాలకు ఏడుగురు సిబ్బందిని కేటాయిస్తారు. ఈ విభాగంలో 3,884 గ్రామ సచివాలయాలు, 1504 వార్డు సచివాలయాలతో కలిపి మొత్తం 5,388 ఉన్నాయి.3501కు పైగా జనాభా ఉన్న సచివాలయాల్లో8మంది సిబ్బందిని నియమిస్తారు. ఈ విభాగంలో 4,263 గ్రామ సచివాలయాలు, 1791 వార్డు సచివాలయాలు ఉన్నాయి. సీ క్యాటగిరీలో మొత్తం 6054 సచివాలయాలు ఉన్నాయి.ఏపీలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3841 వార్డు సచివాలయాలు ఉన్నాయి. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాలను వైసీపీ హయంలో ఏర్పాటు చేశారు.

# ఆ రెండు పథకాలకు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, ఫిబ్రవరి 26 :** ఏపీ ప్రజలకు మంత్రి నారా లోకేష్ గుడ్ న్యూస్ చెప్పారు. ఏకంగా రెండు పథకాలను అమలు చేసే విషయంపై నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడం విశేషం. ఎప్పుడెప్పుడా అంటూ ఏపీ ప్రజలు సూపర్ సిక్స్ పథకాల కోసం ఎదురుచూపులు చూస్తున్న సమయంలో, నారా లోకేష్ చేసిన ప్రకటన పెద్ద ఊరట నిచ్చిందని చెప్పవచ్చు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో లోకేష్ ప్రకటనతో ఆ విమర్శలకు ఫుల్ స్టాప్ పడినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీపం పథకం 2.నీ మినహాయించి మరే పథకం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు సైతం ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఉంటేనే వరదలు రావడంతో, ప్రభుత్వ నష్టపోయిన రైతులను ఆదుకుంది. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, గుంతలు లేని రాష్ట్రంగా గుర్తించబడేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.ఓ దశలో సీఎం చంద్రబాబు సైతం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో ప్రజలకు త్వరగా సూపర్ సిక్స్ పథకాలను అందించలేక పోతున్నామని నిట్టూర్చారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లో తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ సైతం ఇచ్చారు. ఇటువంటి సమయంలో వైసీపీ, కాంగ్రెస్ పార్టీ లు సూపర్ సిక్స్ ఎక్కడ అంటూ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టే ప్రయత్నాలకు పూనుకున్నాయి. అందుకే శాసనమండలిలో మంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ పథకాలపై మంగళవారం కీలక ప్రకటన చేశారు.తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు అందించనున్నట్లు, అలాగే రైతన్నలకు అండగా నిలిచేందుకు






అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి ఏడాదికి రూ. 20 వేలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందంటూ లోకేష్ ప్రకటించారు. ఈ రెండు పథకాలను ఏప్రిల్, మే నెలలో ప్రారంభిస్తామని, అర్హత గల ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరుస్తామన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, ప్రజలకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని లోకేష్ అన్నారు.గత ప్రభుత్వం పింఛన్ నగదు పెంపుపై దోబూచులాడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట మేరకు పింఛన్ నగదును పెంచిందని లోకేష్ శాసనమండలిలో తెలిపారు. మొత్తం మీద ఏప్రిల్, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు రాష్ట్రంలో అమలు కానున్నట్లు లోకేష్ ప్రకటనతో క్లారిటీ వచ్చింది. సూపర్ సిక్స్ లో ఈ పథకాలు అమలైతే, మూడు పథకాలు అమలులోకి వచ్చినట్లుగా భావించవచ్చు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం ప్రారంభం కానుండగా, ఆ సమయంలో పథకం అమలు కావడమే మంచిదిగా ప్రజలు భావిస్తున్నారు. అలాగే అన్నదాత సుఖీభవ స్కీమ్ కూడా ప్రారంభం కానున్నట్లు లోకేష్ చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?

**విజయవాడ, ఫిబ్రవరి 26,** టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళ్తుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది.ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట.రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయన్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది ముున్ముందు తెలియాల్సి ఉంది.

# కుంకీ ఏనుగులు ఎప్పుడొస్తాయి...



**తిరుపతి, ఫిబ్రవరి 26,** ఏపీలో ఏనుగుల దాడుల్ని నివారించేందుకు కర్ణాటక నుంచి శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల్ని తెచ్చేందుకు ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని ఐదు నెలలు దాటింది. గత ఏడాది ఆగస్టు 8న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా బెంగుళూరు వెళ్లి కుంకీ ఏనుగుల కోసం సీఎం సిద్ధరామయ్యను అభ్యర్థించారు.ఆ తర్వాత కర్ణాటక అటవీ శాఖతో గత ఏడాది సెప్టెంబర్ 27న కుంకీ ఏనుగుల కోసం విజయవాడలో ఒప్పందం చేసుకున్నారు. కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులతో ఏపీకి చెందిన అటవీ సిబ్బంది శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్టు ప్రచారం జరిగింది. ఐదు నెలలు గడిచినా కుంకీ ఏనుగుల జాడ మాత్రం లేదు.కర్ణాటక నుంచి 8 కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ పంపేందుకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య సెప్టెంబర్ 27న విజయవాడలో అవగాహన ఒప్పందం జరిగింది. దీంతో కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చేస్తాయని అటవీ శాఖ చెప్పింది. దీంతో చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలతో తరచూ ఏనుగుల దాడులకు ముగింపు లభిస్తుందని భావించారు.కుంకీ ఏనుగుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో వీలైనంత త్వరగా ఏనుగులు ఏపీకీ వచ్చేస్తాయని భావించారు. అయితే అటవీ శాఖ నియమనిబంధనలు ఏనుగుల తరలింపుకు అడ్డంకిగా మారాయి. వన్య ప్రాణుల తరలింపు, వాటి సంరక్షణ విషయంలో ఉన్న నిబంధనలతో ఏపీకి కుంకీ ఏనుగుల తరలింపు ఆలస్యమైనట్టు తెలుస్తోందిఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కడప జిల్లాలకు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వచ్చే ఏనుగులు తరచూ దాడులు చేస్తున్నాయి. ఇటు ఉత్తరాంధ్రలో ఒడిశా అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఏనుగులు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోని పంట పొలాలు, ఊళ్లపై ఏనుగుల మందలు తరచుగా దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ప్రాణ నష్టం జరుగుతోంది. గ్రామస్తులు కొన్ని సార్లు ఏనుగులు అదలించి, శబ్దాలు చేసి తరిమి కొడుతున్నా తరచూ గాయపడటమో, ప్రాణ నష్టమో తప్పడం లేదు.ఏనుగులు గుంపు, గుంపులుగా దాడులు చేస్తే భారీ నష్టం వాటిల్లుతోంది. ఏనుగులు మందలుగా పంటల్ని సర్వనాశనం చేస్తున్నాయి. కనిపించిన మనుషుల్ని తొక్కి చంపేస్తున్నాయి. ఏపీలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తూ ఉన్నాయి.సాధారణంగా వీటిని ఎదుర్కోవడం, వాటిని అడవుల్లోకి తిప్పి పంపడం కష్టం. అదే శిక్షణ పొంన కుంకీలతో వాటిని కట్టడి చేయడం సులువుగా ఉంటుంది. వాటిలో సుశిక్షుతులైన మావటిలు జనావాసాల్లోకి వచ్చిన ఏనుగుల్ని వెనక్కి తరుముతారు.అడవుల్లో ఒంటరిగా తిరిగి మగ ఏనుగుల్ని బంధించి కుంకీ ఏనుగులుగా లొంగదీసుకుంటారు. ఏనుగుల మందల్ని అడవుల్లోకి తరమడంలో ఇవి సమర్ధంగా వ్యవహరిస్తాయి. ఒక్కోసారి వాటితో తలపడతాయి. బలంగా, వయసులో ఉన్న ఏనుగుల్ని పోరాటాల కోసం తయారు చేస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల కొరత ఉంది. ప్రస్తుతం ఏపీలో జయంత్, వినాయక్ అనే రెండు కుంకీలు ఉన్నాయి. అయితే అవి వయసు పైబడ్డాయి. చిత్తూరు జిల్లా కౌండిన్య అడవుల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ననియాల సంరక్షణ కేంద్రంలో ఈ రెండు ఉన్నాయి. ప్రస్తుతం ఎక్కడకు పడితే అక్కడకు తరలించేందుకు అనువుగా లేవు.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏనుగులు దాడి జరిగినా వీటినే తీసుకు వెళ్లేవారు. వృద్ధాప్యంలో ఉన్న ఏనుగులతో మందలపై యుద్ధాలకు వెళ్లడం సాధ్యం కాకపోవడంతో కర్ణాటకతో ఒప్పందం చేసుకున్నారు.కర్ణాటకతో చేసుకున్న ఒప్పందం మేరకు ఏపీకి 8 కుంకీ ఏనుగులు రావాల్సి ఉంది. అయితే సాంకేతిక కారణాలతో వీటి రాక ఆలస్యమైనట్టు అటవీ శాఖ చెబుతోంది. ప్రస్తుతం కర్ణాటక అటవీ శాఖ మంత్రి వద్ద కుంకీల బదలాయింపు ఫైల్ పెండింగ్‌లో ఉంది. అక్కడ నుంచి కర్ణాటక సీఎం అమోదం లభించాల్సి ఉంటుంది. తొలి విడతలో మార్చిలోగా నాలుగు కుంకీ ఏనుగులు ఏపీకి వస్తాయని చెబుతున్నారు.మరోవైపు కర్ణాటక నుంచి వచ్చే ఏనుగుల కోసం మావటిలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. కొత్త ఏనుగులను అదుపులో ఉంచేందుకు మావటిలను సిద్ధం చేస్తున్నారు. కుంకీల అవసరం, వాటి దాడుల నేపథ్యంలో ఏపీలోనే శాశ్వతంగా కుంకీల తయారీ చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా అటవీ శాఖ సన్నద్ధం అవుతోంది.

# మళ్లీ తెరపైకి త్రిభాషా సూత్రం.. ఉద్యమం

కేంద్ర ప్రభుత్వం బలవంతంగా త్రిభాషా సూత్రం కింద హిందీ భాషను అమలులోకి తీసుకురావాలన్న ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో అమలు చేయడానికి ప్రయత్నించడాన్ని మొదటినుంచి ఆ రాష్ట్రం వ్యతిరేకిస్తున్న చరిత్ర ఉంది. హిందీ వ్యతిరేక ఉద్యమాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. కొన్ని వేలమంది అరెస్టు అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఈ వివాదం తెరపైకి వచ్చింది. హిందీని అంగీకరించే రాష్ట్రాలు తమ మాతృభాషను కోల్పోతాయని, అవసరమైతే తమ రాష్ట్రం భాషా యుద్ధానికి సిద్ధంగా ఉందని తమిళనాడు డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేయడం కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదం రాజుకుంటోంది. జాతీయ విద్యా విధానాన్ని పూర్తిగా స్వీకరించకపోతే, ప్రస్తుతం అమలవుతున్న సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) కింద రాష్ట్రానికి దాదాపు రూ. 2400 కోట్ల నిధులు కేటాయించడం కుదరదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెగేసి చెప్పడం మళ్లీ హిందీ వ్యతిరేక ఉద్యమానికి సన్నాహాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇది మీ సొంతడబ్బు కాదని, పన్నుల వికేంద్రీకరణనుండి తమ రాష్ట్రానికి రావలసిన డబ్బు వాటా మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఎత్తిచూపారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మీరు (బిజెపి) మమ్మల్ని బెదిరించాలని అనుకుంటే అది తమిళనాడులో ఎప్పటికీ జరగదు" అని చెన్నైలో డిఎంకె సారథ్యంలో జరిగిన నిరసన ర్యాలీలో స్టాలిన్ హెచ్చరించారు. ఇది ద్రావిడ భూమి, పెరియార్ భూమి? అని బిజెపికి గుర్తు చేస్తూ.. గతసారి మీరు తమిళ ప్రజల హక్కులను హరించడానికి ప్రయత్నించినప్పుడు వారు 'గోబ్యాక్ మోడీ' అని ఉద్యమించారు. మీరు మళ్లీ ప్రయత్నిస్తే ఈసారి 'గో అవుట్ మోడీ' అన్న నిరసనలతో మిమ్మల్ని వెనక్కు పంపడానికి భారీ ఎత్తున ఆందోళన లేవడం తథ్యం' అని హెచ్చరించారు. ఉదయనిధి స్టాలిన్ హిందీని అంగీకరించడంపై ఎదురయ్యే అనర్థాలను తెలియజేస్తూ అనేక రాష్ట్రాలు తమ మాతృభాషలను కోల్పోతున్నాయని ఉదాహరణగా భోజ్‌పురి, బీహార్, హర్యానీ భాషలు హిందీ చొరబాటుతో దాదాపు అంతరించాయని వివరించారు. త్రిభాషా సూత్రంపై దక్షిణాది రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య చాలా కాలంగా వివాదం ఉంటోంది. ఐదేళ్ల క్రితం కేంద్రం కొత్త విద్యావిధానాన్ని ప్రకటించింది. అప్పటినుంచి ఈ వివాదం మరింత వైరుధ్యంగా పెరిగింది. ఈ కొత్త విద్యావిధానం కింద విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలను నేర్చుకోవలసి వస్తుంది. వీటిలో హిందీ ఒకటి. గత వారం వారణాసిలో కేంద్ర విద్యామంత్రి ప్రధాన్ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రత్యేకించి రాజకీయ ప్రయోజనాల కారణంగా ఈ విధానాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని హిందీభాష చిచ్చును రగిలించి తమిళనాడును రాజకీయంగా చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలన్నది బిజెపి ఎత్తుగడ. చారిత్రకంగా చూస్తే తమిళ ఓటర్లు బిజెపికి దూరంగానే ఉంటున్నారు. 2016లో మొత్తం 234 సీట్లలో బిజెపి పోటీచేసినా ఒక్కస్థానం కూడా దక్కలేదు. 2021లో కేవలం 20 స్థానాల్లో మాత్రమే పోటీ చేసినా, నాలుగు మాత్రమే గెల్చుకుంది. లోక్‌సభ ఎన్నికల రికార్డు చూసినా అధ్వానమే. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా సున్నాయే వచ్చింది. తమిళనాడు చారిత్రాత్మకంగా 'ద్విభాషా' విధానాన్ని కలిగి ఉంది. అంటే తమిళం, ఆంగ్ల భాషలను బోధిస్తుంది. 20వ శతాబ్దం ప్రారంభం నుంచి దక్షిణ భారత రాష్ట్రం తమిళనాడులో (గతంలో మద్రాస్ రాష్ట్రం, మద్రాస్ ప్రెసెడెన్సీలో భాగం) హిందీ వ్యతిరేక ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. 1937లో సి. రాజగోపాలాచారి నేతృత్వంలోని మొదటి భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) ప్రభుత్వం మద్రాస్ ప్రెసిడెన్సీ పాఠశాలల్లో హిందీబోధన తప్పనిసరి చేయాలని ప్రయత్నించింది. దీనికి పెరియార్ ఇవి రామస్వామి, సోమసుందర భారతీయార్, ప్రతిపక్ష జస్టిస్ పార్టీనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మూడేళ్ల పాటు సాగిన ఉద్యమాలలో 1198 మంది అరెస్టు కాగా, ఇద్దరు మరణించారు. 1940లో తప్పనిసరి హిందీ విద్యాబోధనను ఉపసంహరించుకున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, 1950 జనవరి 25న కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత అనేక హిందీయేతర రాష్ట్రాలు హిందీని ఏకైక అధికార భాషగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాయి. అప్పటి మద్రాస్ రాష్ట్రంలో డిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం) నేతృత్వంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సాగింది. 1965 జనవరిలో విద్యార్థుల మద్దతుతో హిందీ వ్యతిరేక ఉద్యమం హింసాత్మక సంఘటనలతో రెండు నెలల పాటు సాగింది. పారా మిలిటరీ ప్రమేయంతో ఇద్దరు పోలీసులతో సహా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హిందీయేతర రాష్ట్రాలు కోరుకున్నంత కాలం ఇంగ్లీష్ అధికారిక భాషగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. దీంతో అల్లర్లు, విద్యార్థుల ఆందోళనలు సద్దు మణిగాయి. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వం అధికారిక భాషల చట్టాన్ని సవరించింది. ద్విభాషా విధానాన్ని నిర్ధారించింది. 1968, 1986లో కూడా హిందీ వ్యతిరేక ఉద్యమాలు జరిగాయి. హిందీ భాష తప్పనిసరి అని కేంద్ర ప్రకటిస్తున్నప్పుడెల్లా దాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడులో ఉద్యమాలు సాగుతుండడం పరిపాటి అవుతోంది. దీనిపై లేనిపోని రాద్ధాంతాలకు పోకుండా దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం ఫెడరల్ స్ఫూర్తిని గౌరవించినట్టు అవుతుంది.



# పచ్చి మిరప, ఎండు మిరపలో ఏది ఎక్కువ మంచిది?

## పచ్చి మిరపతో ప్రయోజనాలు ఎక్కువ

## పచ్చి మిరపతో డైటరీ ఫైబర్ లభిస్తుంది

## జీర్ణానికి మంచిది, బ్లడ్ షుగర్ నియంత్రణ

## ఎండు కారంతో పెప్టిక్ అల్సర్ల ప్రమాదం



వంటల్లో పచ్చి మిరపకాయలు వినియోగించే వారు కొందరు. పండు మిరపకాయలను అలాగే, ఎండు కారాన్ని వాడే వారు మరికొందరు. రెండింటి రుచి వేర్వేరు. ఒక్కో వంటకానికి ఒక్కోటీ వాడుతుంటారు. రుచి విషయం పక్కన పెట్టి, వీటిల్లో ఏ రకం ఎక్కువ లాభకరమో ఒకసారి తెలుసుకుందాం.

### పచ్చి మిరప

ఎండు మిరప కారంతో పోలిస్తే పచ్చి మిరప ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనకరం. పచ్చి మిరపలో నీటి పరిమాణం ఎక్కువ. కేలరీలు ఉండవు. దీంతో కేలరీలు తగ్గించుకోవాలని కోరుకునే వారు పచ్చి మిరపకే ప్రాధాన్యం ఇవ్వొచ్చు.

పచ్చి మిరపను రోజువారీ తీసుకుంటే బ్లడ్ షుగర్ నియంత్రణకు సాయపడుతుంది.

పచ్చి మిరపలో బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి వల్ల ఎండార్ఫిన్ల విడుదల ఎక్కువగా ఉంటుంది.

వీటిల్లో డైటరీ ఫైబర్ ఉండడం వల్ల ఆహారం మంచిగా జీర్ణమయ్యేందుకు సాయపడుతుంది.

బీటా కెరోటిన్ ఉండడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచి చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది.

### ఎండు కారం

ఎండు కారం మోతాదు మించి తీసుకుంటే ఇన్ ఫ్లమ్మేషన్ కు దారితీస్తుంది. దీంతో పెప్టిక్ అల్సర్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. పైగా నేడు ఎండు మిరప కారం స్వచ్ఛమైన రూపంలో లభించడం లేదు. మంచి రంగు రావాలని చెప్పి కృత్రిమ రంగులను కలుపుతున్నారు. ఇవి ఆరోగ్యానికి మంచివి కావు.

ఎండు మిరప కారంలో పొటాషియం ఉండడం వల్ల బీపీ నియంత్రణకు సాయపడుతుంది.

కారంలో క్యాప్సేసిన్ ఉండడం వల్ల జీవక్రియల రేటు పెరుగుతుంది. దీనివల్ల కేలరీలు కరిగిపోతాయి. అధిక బరువు ఉన్నవారికి ఎండు కారం, పచ్చి కారం రెండూ మంచివే.

ఎండు మిరప, ఎండు కారం, పచ్చి మిరపకాయల్లోనూ విటమిన్ సీ ఉంటుంది. వ్యాధి నిరోధక శక్తికి సాయపడుతుంది.

యాంటీ ఆక్సిడెంట్లు ఉండడం వల్ల గుండె, రక్త నాళాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఇక ఎండు కారం కంటే ఎండు మిరప కాయలే కాస్త నయం. అలాగే, పచ్చి మిరపకాయలు అయినా, పండు మిరపకాయలు అయినా వాటిని అదే రూపంలో తీసుకోవడం అన్నది, ఎండబెట్టి చేసిన కారం కంటే ఎక్కువ ప్రయోజకరం.



ఎరుపు రంగులో పూనమ్ బజ్వా వాలెంటైన్స్ డే సొగసు

# టాలీవుడ్ దూరమవుతున్న రష్మిక..?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న బాలీవుడ్ లో ఒక రేంజ్ లో దూసుకెళ్తుంది. అక్కడ అమ్మడు చేసిన ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవ్వడంతో ఒక రేంజ్ లో ఫాం కొనసాగిస్తుంది. కన్నడలో కిరాక్ పార్టీ తో లైమ్ లైట్ లోకి వచ్చిన రష్మిక మందన్న ఛలో సినిమాతో తెలుగు ఎంట్రీ ఇచ్చి ఆ సినిమా హిట్ తో వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో స్టార్ ఛాన్స్ లతో అదరగొడుతున్న రష్మికకు బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. అయినా కూడా తెలుగులో సినిమాలు చేస్తూ వచ్చింది.

ఐతే బీ టౌన్ లో అమ్మడు చేస్తున్న ప్రతి సినిమా సూపర్ హిట్ అవుతుండటంతో అమ్మడికి తిరుగు లేని క్రేజ్ ఏర్పడింది. రష్మిక సినిమాలో ఉంది అంటే సినిమా సూపర్ హిట్టే అనే క్రేజ్ అటు బాలీవుడ్ లో కూడా పాకింది. అందుకే ఆమెకు సినిమా వెంట సినిమా ఛాన్సులు ఇస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఎక్కడో టాలీవుడ్ కి రష్మిక దూరమవుతుంది అన్న టాక్ వినిపిస్తుంది.

తనకు ఈ రేంజ్ పాపులారిటీకి కారణమైన టాలీవుడ్ ని దూరం చేసుకునే ఆలోచనలో లేదు రష్మిక. ప్రస్తుతం తెలుగులో అమ్మడు గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది. మరోపక్క శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కుబేర సినిమాలో కూడా నటిస్తుంది. ఈ రెండు సినిమాల తర్వాత తెలుగులో మరో సినిమా చేయాలని అనుకుంటున్నా కూడా డేట్స్ అడ్జెస్ట్ చేయలేకపోతుందని తెలుస్తుంది.రష్మిక పాపులారిటీని కనిపెట్టిన బాలీవుడ్ మేకర్స్ ఆమెను అక్కడే లాక్ చేస్తున్నారు. బాలీవుడ్ లో యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న రష్మిక పుష్ప 2 తో మరో హిట్ అందుకోగా ఈమధ్యనే చావా సినిమాతో సూపర్ హిట్ మేనియా కొనసాగిస్తుంది. ఇక ప్రస్తుతం సల్మాన్ తో సికందర్ సినిమా చేస్తున్న అమ్మడు మరో రెండు క్రేజీ ఆఫర్లు అందుకున్నట్టు తెలుస్తుంది. ఆ సినిమాల వల్ల తెలుగు ఛాన్స్ లు వచ్చినా ఓకే చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని టాక్. అందం అభినయం రెండిటితో రష్మిక మందన్న అదరగొట్టేస్తుంది. సినిమాలో తనకు ఎలాంటి పాత్ర ఇచ్చినా సరే ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టేస్తుంది అమ్మడు. అందుకే రష్మిక తో సినిమా అంటే స్టార్స్ కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అంతేకాదు అమ్మడు పాన్ ఇండియా సినిమాలకు లక్కీ హీరోయిన్ కూడా అవ్వడంతో ఇక తిరుగు లేని క్రేజ్ సంపాదిస్తుంది రష్మిక.





తెలుగు అమ్మాయిగా ప్రగ్యా జైస్వాల్ నటించింది

# కీర్తి ఇక గ్లామర్ టచ్చింగులే.. ఎందుకంటే..?



మహానటి కీర్తి సురేష్ పెళ్లి తర్వాత కెరీర్ పరిస్థితి ఏంటన్నది తెలియాల్సి ఉంది. ఇన్నాళ్లు సౌత్ లో కథానాయికగా మెప్పించిన అమ్మడు బేబీ జాన్ తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో కీర్తి సురేష్ ఎప్పుడు లేని విధంగా గ్లామర్ షోతో అదరగొట్టేసింది. ఇన్నాళ్లు సౌత్ లో స్కిన్ షోకి కాస్త మొహమాట పడిన కీర్తి సడెన్ గా బీ టౌన్ వెళ్లగానే తన పంథా మార్చేసింది. బాలీవుడ్ లో కేవలం యాక్టింగ్ తోనే మెప్పించడం అన్నది చాలా కష్టం.

అందుకే అక్కడికి వెళ్లిన భామలంతా కూడా గ్లామర్ క్వీన్ గా మారుతుంటారు. బేబీ జాన్ కోసం కీర్తి చేసిన థై షో స్పెషల్ డిస్కషన్ కి దారి తీసింది. ఐతే పెళ్లి తర్వాత మామూలుగా అయితే ఏ హీరోయిన్ అయినా గ్లామర్ షో తగ్గిస్తారు. కానీ కీర్తి మాత్రం రివర్స్ లో ఆఫ్టర్ మ్యారేజ్ రెచ్చిపోతుంది. ఈ తికమక కాస్త కన్ ఫ్యూజ్ గానే ఉన్నా ఇదంతా కీర్తి సురేష్ ఒక ప్లాన్ ప్రకారమే చేస్తుందని తెలుస్తుంది.కీర్తి సురేష్ ప్లాన్ ప్రకారం పెళ్లైన తర్వాత ఆఫర్లు కష్టంగా ఉంటాయి. ముఖ్యంగా గ్లామర్ షో చేయాల్సి వస్తుంది. అదే ముందుగానే గ్లామర్ షోకి రెడీ అనే హింట్ ఇస్తే అన్ని రకాల పాత్రలు వస్తాయి. ఈ విషయాన్ని కనిపెట్టిన అమ్మడు బేబీ జాన్ లో అందాలతో అదరగొట్టేసింది. కీర్తి సురేష్ ఈ నయా ప్లాన్ ఆమెకు ఏమేరకు మైలేజ్ తెచ్చి పెడుతుందో చూడాలి.

ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో రెండు సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి రివాల్వర్ రీటా కాగా మరోటి కన్నివేడి. ఇవే కాదు బేబీ జాన్ లో అమ్మడి గ్లామర్ షో చూసిన బాలీవుడ్ మేకర్స్ కీర్తి సురేష్ కి ఆఫర్లు ఇస్తున్నారట. సౌత్ లో మహానటి గా మెప్పించి నేషనల్ అవార్డు సైతం దక్కించుకున్న కీర్తి సురేష్ నార్త్ ఆడియన్స్ కోసం మాత్రం తన అందాల ప్రదర్శనకు రెడీ అయ్యింది. బేబీ జాన్ అమ్మడికి అంత ఎంకరేజింగ్ ఇవ్వకపోయినా బాలీవుడ్ నుంచి బాగానే అవకాశాలు అందుకుంటుందని టాక్. ఇక అమ్మడి తెలుగు సినిమాల విషయానికి వస్తే చిరంజీవి తో భోళా శంకర్ తో ఫ్లాప్ ఫేస్ చేసిన అమ్మడు మరో ఛాన్స్ అందుకోలేదు. ఐతే తెలుగులో ఎలాంటి ఆఫర్ వచ్చినా అమ్మడు రెడీ అనేస్తుంది.